10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

# వంద రోజులలో ప్రజారంజక పాలన

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 19:** కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా రంజక పాలన అందించారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా, ఇంతవరకు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు, వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు 20 శుక్రవారం ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని కొత్తపల్లెపాలెం గ్రామంలో ఉదయం 9 గంటలకు ప్రజా వేదిక నిర్వహించబడుతుంది అని తెలిపారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై వందరోజుల పాలనలో సాధించిన ప్రగతిని గ్రామస్తులకు వివరిస్తారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు కూడా పాల్గొంటారు. అదే సందర్భంలో... సచివాలయాల సిబ్బంది, ప్రతి ఇంటికి వెళ్లి ప్రగతి వివరాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందజేస్తారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. కావున తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

# దందా చేస్తున్నా, అయితే ఏంటి...

## కలెక్టర్ దగ్గర తేల్చుకుంటా..!

ఫోన్‌లో పెన్ పవర్ తో మాదవరపు నరసింహారావు పంచాయతీ

దందా చేస్తున్నానని ఒప్పుకున్న మాదవరపు నరసింహారావు

కేసు విషయం కలెక్టర్ తో తేల్చుకుంటా?

బియ్యం దొరికింది వాస్తవం

జేసీ దగ్గర పాత కేసు గెలుచుకున్న!

అక్రమబియ్యం అమ్ముకోవడానికి ఆర్డర్ కాఫీ ఉంది?

పౌరసరఫరాల శాఖకు అవినీతి జలగలు పట్టిపీడిస్తున్నాయి. పాలకులు అధికారులు మారిన పద్ధతి మారడం లేదు. కొత్త అధికారులు వచ్చినప్పుడు కాస్త హడావుడి చేసినా ఆ తరువాత సరామామూలే..! ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా అందించే రేషన్ బియ్యం వారికి చేరే విధంగా చూడాల్సిన అధికారులు, సిబ్బంది అవినీతి ఉచ్చులో కూరుకు పోతున్నారు. రేషన్ మాఫియా డాన్లతో మిల్లర్లు ,బయ్యర్లతో మిలాఖత్ అయ్యి నెల నెల మామూళ్ళకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందించాల్సిన పేదల బియ్యం పక్కదారి పట్టకుండా చూసేందుకు పౌరసరపాల శాఖలో జిల్లా ఉన్నతాధికారులు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు ,డీటీలు ఉన్నారు. అయితే వీరి విధి నిర్వహణను పక్కనపెట్టి వ్యాపారులతో మిలాఖత్ అవుతున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. నెల రావడమే ఆలస్యం మామూలు కోసం పాకులాడుతున్నట్లు సమాచారం. ఈ రేషన్ బియ్యం అక్రమంగా తానే దందా చేసినట్లు అతను ఫోన్లో మాట్లాడి ఒప్పుకోవడం శేషం.

**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 19**

**వివరాల్లోకి వెళితే**

పేదల బియ్యం బొక్కేశారు.. అంతా మేమే అంతా మమా. పేదల బియ్యం అక్రమార్కుల భోజ్యం .. 112 బస్తాలతో దొరికిన ట్రాక్టర్ ఎక్కడ సారూ .. అనే వరుస కథనాలు పెన్ పవర్ లో గత ఐదు రోజులుగా ప్రచురించిన సంగతి పాఠకులకు విదితమే. దీంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టింది. ఈనెల 15 న ఎన్ఫోర్స్మెంట్ డిటి సిహెచ్ కృష్ణమోహన్ అకస్మిక తనిఖీ 112 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. పెద్ద అలవలపాడు కొత్తూరు గ్రామంలో మాదవరపు నరసింహారావు పై కేసుం నమోదు చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ డిటి సిహెచ్ కృష్ణమోహన్ చెప్పారు. అయితే బియ్యంతో పట్టుబడిన మాదవరపు నరసింహారావు పెన్ పవర్ తో చరవాణిలో గురువారం మాట్లాడారు. గతంలో తాను రేషన్ బియ్యం దందా నడిపే వాడినని అప్పట్లో ఉన్న అధికారులు గుదేవారి పాలెం పంచాయతీ దగ్గర బియ్యం పట్టుకోని కేసు నమోదు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఆ కేసు ను జేసీ దగ్గర గెలికోవడం తో మరలా తనకు ప్రభుత్వ మే రిటర్న్ గిఫ్ట్ గా ఇచ్చిందని మాట్లాడటం విశేషం.. వ్యాపారం చేస్తున్నప్పుడు అధికారులు పట్టుబడిన బియ్యాన్ని మరల నాకు తిరిగి ప్రభుత్వం ఇచ్చింది. నా ఇంట్లో ట్రాక్టర్ లో దొరికిన బియ్యం ఇప్పటివి కాదు .. గత మూడు నెలల కిందట నుంచి తన ఉన్నాయని చెప్పారు.. ఇంట్లో పెట్టింది వాస్తవం. నా దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మళ్లీ నాకే ఇచ్చారు .. కానీ ఇప్పుడు వచ్చిన అధికారికి ఏం తెలుసని నా ఇంటి దగ్గర తనిఖీలు నిర్వహించి కేసు నమోదు చేశారో కలెక్టర్ దగ్గరే తేల్చుకుంంటా.. నేను ఇంటి దగ్గర లేనప్పుడు నా ఇంట్లో తనిఖీలు ఎలా చేశారో కలెక్టర్ దగ్గరే తేల్చుకుంటా అని పంచాయతీ చేశాడు. అధికారులే ఆర్డర్ కాఫీ ఇచ్చారని కావాలంటే పేపర్ చూపించడానికి సిద్దం గా ఉన్నాను. ప్రభుత్వ తిరిగి ఇచ్చిన బియ్యాన్ని ఎవరు కొనక పోయే సరికి ఇంట్లో ఉంచుకున్నాని బహిరంగంగా చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎన్ఫోర్స్మెంట్ డిటి సిహెచ్ కృష్ణమోహన్ అనే వ్యక్తి మేము ఇంటి దగ్గర ఎవరూ లేరు సమయంలో వచ్చి మా దగ్గర ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు .. ఇంతకు ముందు ఉన్న అధికారికి అన్ని తెలుసన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వాస్తవాలను ప్రజలకు తమ నిజాయితీని తెలియజేస్తారో...

**లేకపోతే అక్రమార్కులకు అండగా నిలబడతారో వేచి చూడాలి మరి...**


పెన్ పవర్
పేదల బియ్యం..
అక్రమార్కుల భోజ్యం
ఎపిసోడ్ 2
epaperpenpower.in
16 Sep 2024 - Page 1


పెన్ పవర్
అంతా మేమే.. అంతా మమా!
epaperpenpower.in
17 Sep 2024 - Page 1


పెన్ పవర్
112 బస్తాలతో దొరికిన
ట్రాక్టర్ ఎక్కడ సారూ...?
ఎపిసోడ్ 3


పెన్ పవర్
పేదల బియ్యం బొక్కేశారు
epaperpenpower.in
15 Sep 2024 - Page 1

# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

వరద బాధితులను ఆదుకోవాలని వినతి

నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు సహకరించాలి

సీఎంకు పలు సమస్యలు వివరించిన నరేంద్ర వర్మ



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 19**

ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిశారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను సీఎంకు వివరించారు. బాపట్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తుఫాను ప్రభావంతో నియోజకవర్గంలో వేలాది ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని సీఎంను కోరారు. వరద సమయంలో అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేసి రైతాంగానికి తోడుగా నిలిచామని ఆయన వివరించారు. మంత్రులు జిల్లా యంత్రాంగం కంటిమీద కునుకు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా పనిచేశామని అధినేతకు తెలిపారు. నియోజకవర్గంలోని పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసేలా చూడాలని కోరారు. తుఫాన్ , వరదల కారణంగా తీవ్ర నష్టం చవి చూడాల్సిన వచ్చిందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు సహకారం అందించాలని కోరారు.

# పెడదారి పడుతున్న యువత

బెట్టింగు, ఆన్లైన్లో పేకాట, గేమ్స్ -వ్యసనపరులుగా మారుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు

తక్కువ మొత్తంతో మొదలెట్టి పోగొట్టుకున్నవేలు, లక్షల రూపాయలు

కుటుంబ సభ్యులకు తెలియకుండా అప్పులు -అవి చెల్లించలేక నానా తిప్పలు

అప్పుల ఊబిలో కూరుకుపోతున్న వైనం -ఆలస్యంగా గుర్తిస్తున్న తల్లిదండ్రులు



**బ్యూరో పెన్ పవర్,ప్రకాశం, నెల్లూరు సెప్టెంబర్ 19**

దేశాభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాల్సిన యువకులు అడ్డదారులు తొక్కుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్, షేకాట, ఆన్లైన్ గేమ్స్ వంటివి ఆడుతూ లక్షలాది రూపాయలను నష్టపోతున్నారు. కుటుంబ సభ్యులకు తెలియకుండా అప్పులు చేస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మరోవైపు డ్రగ్స్, మద్యం వంటి అలవాట్లకు బానిసలుగా మారుతూ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఈ తరహా యువకుల సంఖ్య గత కొన్నాళ్లుగా పెరుగుతోంది. చెడు స్నేహాలు, అలవాట్లతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్న వారిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగి వరకూ ఉండడం గమనార్హం. ఒంగోలుకు చెందిన ఓ యువకుడు బీటెక్ చదువుతున్నాడు. కొద్దిరోజులుగా ముభావంగా ఉండడంతోపాటు ఇంట్లో వాళ్లను తరచూ డబ్బులు అడగడం మొదలెట్టాడు. ఎందుకని అడిగితే సమాధానం చెప్పడం లేదు. గట్టిగా నిలదీస్తే చనిపోతానంటూ బెదిరించసాగాడు. తల్లితండ్రులకు విషయం ఏమిటో అర్థం కాక మానసిక వైద్యుడి వద్దకు తీసుకువెళ్లారు. సదరు వైద్యుడు కౌన్సెలింగ్ నిర్వహించి మెల్లగా విషయాన్ని రాబట్టారు. తల్లిదండ్రులకు తెలియకుండా నాలుగు లక్షలు రూపాయలు అప్పు చేసి, ఆన్లైన్లో పేకాటలో పోగొట్టినట్టు చెప్పాడు. జిల్లాకు చెందిన మరో యువకుడు నగరంలోని ఒక ప్రైవేటు వసతి గృహంలో ఉంటూ బీటెక్ చదువుతున్నాడు. కొద్దిరోజుల కిందట తల్లిదండ్రులకు ఫోన్ చేసి రూ.5 లక్షలు అర్జంట్ కావాలని అడిగాడు. ఎందుకంటే సమాధానం చెప్పలేదు. డబ్బు పంపిస్తేనే మీకు కనిపిస్తానని హెచ్చరించడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే నగరానికి చేరుకున్నారు. కుమారుడు ఆందోళనగా ఉన్నట్టు గుర్తించి మానసిక వైద్యుని వద్దకు తీసుకువెళ్లారు. అతడితో వైద్యుడు మాట్లాడగా బెట్టింగ్లో ఏడు లక్షల వరకు నష్టపోయినట్టు తెలిపాడు.

దేశ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాల్సిన యువకులు అడ్డదారులు తొక్కుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్, పేకాట, ఆన్లైన్ గేమ్స్ వంటివి అడుతూ లక్షలాది రూపాయలను నష్టపోతున్నారు. కుటుంబ సభ్యులకు తెలియకుండా అప్పులు చేస్తూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మరోవైపు డ్రగ్స్, మద్యం వంటి అలవాట్లకు బానిసలుగా మారుతూ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఈ తరహా యువకుల సంఖ్య గత కొన్నాళ్లుగా పెరుగుతోంది. చెడుస్నేహాలు, అలవాట్లతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్న వారిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగి వరకూ ఉండడం గమనార్హం. నగర, గ్రామీణ ప్రాంతాలు అనే తేడా లేకుండా చిన్న వయసులోనే బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. మొదట తక్కువ మొత్తంతో ప్రారంభిస్తున్నారు. ఆ మొత్తాన్ని రాబట్టుకునే ప్రయత్నంలో వేలు, లక్షలు పోగొట్టుకుంటున్నారు. అందుకోసం దొరికిన చోటల్లా అప్పులు చేస్తున్నారు. జాబితాలో ప్రధానంగా విద్యార్థులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఉంటున్నారు. తొలుత లాభాలు రావడంతో ఎక్కువ మొత్తాన్ని పెట్టుబడి పెట్టాడు. నెల్లూరు నగరంలో ఓ యువకుడు పది రోజుల వ్యవధిలోనే సుమారు రూ.20 లక్షల వరకూ నష్టపోయాడు. క్రెడిట్ కార్డులు, ఆన్లైన్ యాప్లలో అప్పులు తీసుకుని మరీ పెట్టుబడి పెట్టిన సదరు యువకుడు... సమయానికి ఆయా సంస్థలకు డబ్బులు చెల్లించక పోవడంతో వేధింపులు పెరిగాయి. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పలేక ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. సకాలంలో స్నేహితులు గుర్తించి ఆస్పత్రిలో చేర్పించడంతో ప్రాణాపాయం తప్పింది తల్లిదండ్రులు అక్కడి నుంచి తీసుకు వచ్చేశారు. నగరంలోని ప్రైవేటు కంపెనీలో పనిచేసే జిల్లా యువకుడు రోజూ ఆన్లైన్లో పేకాట ఆడుతుండేవాడు. ఈ క్రమంలో అప్పుల పాలయ్యాడు. విషయం సోదరుడికి తెలియడంతో వచ్చి ఇంటికి తీసుకువెళ్లిపోయారు. అప్పటికే మూడు లక్షల రూపాయలు అప్పు చేసినట్టు తేలింది. దీంతో కుటుంబ సభ్యులు అప్పు చేసి మరీ ఆ అప్పులు తీర్చారు. పాన్ కార్డు, ఆధార్ కార్డుతో అప్పులు ఇచ్చేందుకు అనేక రకాల యాప్లు అందుబాటులోకి వచ్చాయి. పాన్కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నంబర్ ఉంటే చాలు అప్పులు ఇస్తున్నారు. అయితే, భారీమొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నారు. ఈ తరహా యాప్లు, కొందరు అప్పులు క్లియర్ చేసినా వారిని వేధింపులకు గురి చేస్తున్నాయి. ఇదిలావుండగా సులభంగా అప్పులు దొరుకుతుండడంతో ఇంట్లో తెలియకుండానే చాలామంది ఈ తరహా దురలవాట్లకు బానిసలుగా మారుతున్నారు. ఈ అప్పులు భవిష్యత్తులో వారి జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తాయన్న విషయాన్ని గ్రహించడం లేదు.

**ఆర్థిక అవసరాల పై దృష్టి అవసరం.....** పిల్లల ఖర్చుపై తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలి. అప్పుడే ఈ తరహా వ్యసనాలకు ప్రాథమిక దశలోనే అడ్డుకట్ట వేసేందుకు అవకాశం ఉంటుంది. ఖరీదైన వస్తువులు కొనుగోలు చేయడం, ఇంట్లో అవసరాలను తీర్చే పనులు చేయడం, ఫీజులు, ఇతర అవసరాలకు డబ్బులు అడగకపోవడం, కొన్నిసార్లు అవసరానికి మించి డబ్బులు అడగడం, గంటల తరబడి ఫోన్ పట్టుకుని ఉండడం, ఒంటరిగా ఉండేందుకు యత్నించడం వంటివి చేస్తే తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని మానసిక వైద్యులు సూచిస్తున్నారు. కొన్నిసార్లు బంధువులు వద్ద కూడా అప్పులు చేస్తుంటారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే వేగంగా వాటి నుంచి దూరంగా ఉండేలా చేయవచ్చునని చెబుతున్నారు. ఆలస్యం అయితే ఆర్థికంగా తీవ్రస్థాయిలో నష్టపోవడంతోపాటు కొన్నిసార్లు పిల్లల ప్రాణాలు కోల్పోవచ్చునని చెబుతున్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

## క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలి -గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 19**

చదువుకోవడం తోపాటు క్రీడల్లో కూడా విద్యార్థిని, విద్యార్థులు రాణించి నియోజకవర్గ పేరు ప్రతిష్టలు పెంపొందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో గిద్దలూరు క్రీడలకు ప్రసిద్ధి యని ఫుట్బాల్, హాకీ , టెన్నీస్ తదితర క్రీడల్లో రాష్ట్రస్థాయిలో గిద్దలూరు పేరు ప్రతిష్టలు ఇనుమడింప చేశారని , జాతీయస్థాయిలో టెన్నీస్ పోటీలు జరిగాయని కృష్ణకిషోర్ జ్ఞాపకాలను నెమరువేసుకొన్నారు. గిద్దలూరు పట్టణంలోని ఆదర్శ విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రభుత్వ పాఠశాలల గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, ఎంపీపీ కడప లక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో వారు రిబ్బన్ కట్ చేసి కబడ్డీ,



షటిల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగాకృష్ణ కిశోర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థిని , విద్యార్థులు అన్నీ రంగాలలో నైపుణ్య పొందాలన్నారు, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి, మంచి ఆరోగ్యానికి ఉపయోగపడతాయని, క్రీడలు కేవలం గెలుపు కోసమే కాకుండా, కలిసి కట్టుగా ఐకమత్యంగా పని చేయాలని అప్పుడే స్ఫూర్తి నింపుతాయని ప్రతీ విద్యార్థి క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని కోరారు, ప్రతి విద్యార్థి ఒక ఆశయం తో ముందుకు సాగాలన్నారు . ఆశయం ఉంటేనే ఆఎంచుకున్న రంగంలో రాణిస్తారన్నారు .స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల్లో పాల్గోనే ప్రతీ విద్యారికి శుభాకాంక్షలు తెలియచేశారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయంచేశారు కొద్ది సేపు షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ కేతావత్ రామయ్య, ఎంఈఓలు కావడి వెంకటేశ్వర్లు, జింకా వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ , ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఆ గర్భవతులకు శ్రీమంతాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సీడీపీఓ అరుణ



**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 19**

మండలంలోని వెంకటేశ్వరపురం అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు శ్రీమంతాలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి గుడ్లూరు-1 సెక్టారులోని వెంకటేశ్వరపురం అంగన్వాడీ కేంద్రములో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ టీ.అరుణ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సీడీపీఓ చేతుల మీదుగా గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించి, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని సలహాలు, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బీ.నీరాంబరి, అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి, వీరనారాయణమ్మ, మాంచాలి, సచివాలయం సిబ్బంది, ఏ.ఎన్.ఎం శ్రీలత, ఎమ్.ఎల్.హెచ్.పీ సాయి హర్షిత మరియు ఆశా కార్యకర్త తదితరులు హాజరయ్యారు.

## అర్బన్ కాలనీ సచివాలయం తనికీ చేసిన కమీషనర్



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 19**

గిద్దలూరు నగరపంచాయతీ లోని అర్బన్ కాలనీ సచివాలయాన్ని నగరపంచాయతీ కమీషనర్ వెంకట దాస్ గురువారం నాడు ఆకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్భంగా సచివాలయం సిబ్బందికి తగుసూచనలు చేసి రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని చూచించారు. సహనంతో ప్రజలకు సమాధానాలు చెప్పాలని మీ పరిధిలోని పనులను చేసిపెట్టాల్ని పరిధి దాటితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి తెలిపారు ప్రజలను అనవసరంగా కార్యాలయం చుట్టూ త్రిప్పు కోవాడదన్నారు సచివాలయ పరిధిలో పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించాలన్నారు.

## పొదిలి మునిసిపల్ కమిషనర్‌ను కలసిన చంద్రశేఖర్



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 19**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులును గురువారం నాడు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలో పారిశుద్ధపు విషయంపై కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు రాజుపాలెం గ్రామంలో పారిశుద్ధపు పనులు చేపట్టే విధంగా చూడాలని చంద్రశేఖర్ కమిషనర్ శ్రీనివాసులును కోరారు.

## అన్న సంతర్పణ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల





**గిద్దలూరు పెన్ పవర్, సెప్టెంబర్ 19:**

గిద్దలూరు పట్టణంలోని గణేష్ నగర్ లో వినాయక చవితిని పురష్కరించుకొని పట్టణ ప్రజలకు తోట శేషగిరిరావు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే సతీమణి పుష్పలీల ముఖ్య అతిథిగా పాల్గోని ప్రజలకు అన్నసంతర్పణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సతీమణి ని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 5వేల మంది ప్రజలు పాల్గోన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య, పందిళ్లపల్లి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, మద్దిలేటి, రామయ్య, మహేంద్ర , కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## పొదిలిలో నీటి సమస్య పరిష్కారానికి గట్టి చర్యలు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 19**

పొదిలిలో నీటి సమస్య పరిష్కారానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు గురువారం నాడు ఆయన పొదిలిలో విలేకరులతో మాట్లాడుతూ 120 కోట్ల రూపాయల తో ఇంటింటికి పైప్ లైన్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే నారాయణరెడ్డి చెప్పారు అలాగే పట్టణంలోని ప్రతిరోడ్డును సీసీ రోడ్డుగా రూపొందించడం జరుగుతుందని ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు అంతేగాక పొదిలి పట్టణంలో 2.5 కోట్ల వ్యయంతో ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే నారాయణరెడ్డి చెప్పారు.

జిల్లాకు నడికూడలి ప్రాంతమైన పొదిలి పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుందని, ఆ సమస్యను అధిగమించేందుకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు త్వరలో రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమాన్ని సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి కోరారు పొదిలి పట్టణంలో నీటి సమస్య లేకుండా చూడాలని, మారుమూల ప్రాంతానికి కూడా నేటి సరఫరా జరిగే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అధికారులను ఆదేశించడం జరిగిందని ఎమ్మెల్యే నారాయణరెడ్డి చెప్పారు అలాగే పొదిలి పట్టణంలో పారిశుద్ధపు నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా మునిసిపల్ అధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే నారాయణరెడ్డి చెప్పారు పొదిలి పట్టణాన్ని అన్ని విధాల సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని నారాయణరెడ్డి చెప్పారు ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## పారిశుధ్యం పనులను పరిశీలించిన కమీషనర్





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 19**

స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను నగరపంచాయతీ కమీషనర్ వెంకట దాస్ గురు వారం పరిశీలించారు వేకువజామున నే పలువార్డు లలో తిరువుతూ పనులను పరిశీలించి పారిశుధ్య కార్మికులు తగిన సూచనలు చేశారు .తడి చెత్త ,పొడి చెత్త వేరు వేరుగా తీసుకోలాన్నారు సైడ్ కాలువల్లో ఆయిల్ బాల్స్ ను వెయిచ్చారు మురికి నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణ మందులను స్ప్రే చేయించారు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రపంచ రికార్డు రావడంతో కేక్ కట్ చేసిన జనసేన నాయకులు

**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 19**

గ్రామసభల నిర్వహణలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రపంచ రికార్డు సాధించడం హర్షనీయమని కావలి జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్ద పట్టపాలెం గ్రామంలో జనసేన నాయకులు గంగన గారి గిరిబాబు ఆధ్వర్యంలో టిడిపి,బిజెపి, జనసేన నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలా శ్రీనాథ్ మాట్లాడుతూ జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు పట్టణాలకు పట్టుకొమ్మలని గ్రామాల్లో పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభలు నిర్వహించడమే కాకుండా అక్కడ సమస్యల తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడంతో పవన్ కళ్యాణ్ కి ప్రపంచ రికార్డు రావడం రాష్ట్ర ప్రజలంతా గర్వించాల్సిన విషయం అన్నారు. ఒకే రోజు 13326 గ్రామ సభలు నిర్వహించటంలో ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి కూడా వుంది అని ఎవరికి సాధ్యం కాదని అన్నారు. పని పట్ల నిబద్ధత ఉండేవారు మాత్రమే సాధించ గలరని చెప్పారు. గ్రామ స్వరాజ్య సాధనకు పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నడూ లేవు అని వ్యాఖ్యానించారు. సమస్యల పరిష్కారంలో దేశానికి పవన్ కళ్యాణ్ రోల్ మోడల్ గా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. మాటల్లో కాదు చేతల్లో చూపించిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఇదే స్ఫూర్తి తో కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలి అని



పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు చేస్తున్న సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత జన సైనికుల అందరిపై ఉందన్నారు. అప్పుడే జనసేన పార్టీ బలపడుతుందని, తద్వారా పార్టీకి మేలు జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ భవిష్యత్తు తరాల ఆశాకిరణమని ఈ 100 రోజు పాలనలో కావలిలో కూటమి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా ముసునూరు రోడ్డు గెలిచిన వెంటనే వేపించడం తుమ్మలపెంట రోడ్డు, దగదర్తి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆయనకు అన్ని విధాల జనసేన పార్టీ తరపున మేమందరం అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు గుంటుపల్లి కిష్టయ్య, గంగన గారి గిరిబాబు,జనసేన నాయకులు, సాయి, శివకుమార్ ,రాంబాబు, డాన్,టిడిపి నాయకులు,ఎల్లం గారి ప్రసాద్,చిట్టిబాబు, పెంచలయ్య, రాంబాబు, రాము, గోవిందు, జయరాం, బిజెపి నాయకులు,పోల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం

**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 19**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా పక్షోత్సవాలలో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు కావలి రెడ్ క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ భారత ప్రధాని 74వ జన్మదినాన్ని పురస్కరించుకొని పక్షం రోజులు పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పేదరికంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి గుజరాత్ ముఖ్యమంత్రి గా దేశ ప్రధానిగా అత్యున్నత స్థానాలను అధిరోహించారని అన్నారు. సాధారణ చాయ్ వాల నుండి దేశానికి అధినేత అయ్యే వరుసగా మూడుసార్లు బిజెపి నేతృత్వంలోనే ఎన్డీఏ సర్కార్ అధికారంలోకి వచ్చి మోడీ ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. మోడీజీ నాయకత్వంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.అనంతరం బిజెపి పార్టీ కార్యకర్తలు,కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. రక్తదాన శిబిరానికి సహకారం అందించిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల యాజమాన్యానికి మరియు కావలి రెడ్ క్రాస్ బృందానికి పట్టణ శాఖ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, ఎస్సీ మోర్చా



రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సి వి సి సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు పూనురు మాధవి రెడ్డి, బెల్లంకొండ మాల్యాద్రి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, సుందరశెట్టి సుజి,మంద శ్రీనివాసులు, మంగమూరి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు భక్తవత్సల రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ అనిత, గుపి కృష్ణ, మేదరమెట్ల మణిదీప్, దేవుండ్ల రాకేష్, వెంగళరావు, మేఘనాథ్, చేవూరు ప్రసాద్ , మట్ట మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పౌష్టికాహారము-చక్కని ఆరోగ్యం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 19**

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం జాతీయ బాలల హక్కుల కమీషన్ ఆదేశాలను అనుసరించి పౌష్టికాహార మాసోత్సవాలు సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్ నందు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, వరల్డ్ విజన్ స్వచ్చంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సీడీపీఓ కె. శర్మిష్ట అధ్యక్షతన పౌష్టికాహార మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బత్తుల పద్మావతి ఈ సందర్బంగా మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2018 వ సంవత్సరములో రాజస్థాన్ లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరుపుకుంటున్న పౌష్టికాహార మాసోత్సవాలు పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని ముఖ్యంగా బాల్యం అంగన్వాడి కేంద్రాల్లో ప్రారంభమవుతుందని,పిల్లలకి చక్కని ప్రవర్తనతో కూడిన నడవడికను నేర్పించాలని అదేవిధంగా పౌష్టికాహారంతో కూడిన ఆహారం అందిస్తూ వారి మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడాలని చెప్పారు. బాలింతలలో రక్తహీనత, పిల్లలలో పోషకాహార లోపం ప్రధాన సమస్యలుగా ఉన్నదని అన్నారు.రక్తహీనత నుండి బయటపడటానికి అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న బాలమృతం,ఫోర్టీఫైడ్ రైస్, కందిపప్పు,రాగిపిండి,గుడ్లు,పాలు ఖర్జూరాలు,బెల్లం, వేరుసెనగ చిక్కీలు, అటుకులు ఆకుకూరలతో వండిన కూరలు పప్పు ఇవన్నీ క్రమం తప్పకుండా తీసుకొని పిల్లల శారీరక ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు.అదేవిధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలలో, బాలింతలలో, పసిబిడ్డలను అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అన్నారు.బాలల హక్కుల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. పౌష్టికాహార లోపంతో తక్కువ బరువు ఉన్న 75 మంది చిన్నారులను గ్రోత్ మానిటరింగ్ ట్రాకింగ్ లో ఐసిడిఎస్ వారు గుర్తించిన ఒక్కొక్కరికి 1000 రూపాయలు విలువ చేసే న్యూట్రిషన్ కిట్లను అందజేసిన వరల్డ్ విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు అందించారు. ఈ సందర్భంగా వరల్డ్ విజన్ స్వచ్ఛంద సేవ సంస్థ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అంగన్వాడి కార్యకర్తలు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిసింది. కార్యక్రమ అనంతరం స్థానిక భవిత కేంద్రం తనిఖీ చేసి పిల్లల రక్షణకు తగు చూచనలు సలహాలు ఇచ్చారు.కార్యక్రమంలో కందుకూరు సిడిపిఓ కె. శర్మిష్ట ,వరల్డ్ విజన్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ యెషయా, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ నిహారిక, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఇంటూరి పద్మావతి,మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఉలవపాడు సి డి పి ఓ అరుణ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు,అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు,వరల్డ్ విజన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలసిన టీడీపీ నాయకులు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 19**

గుడ్లూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా భాద్యతలు స్వీకరించిన వీ.వెంకటరావు ను మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజుతో పాటు వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్సైకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఎస్సై ను కలసిన వారిలో జిల్లా బీసీ సెల్ టీడీపీ నాయకులు చిత్తారు మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, మేకల మాల్యాద్రి, బుల్లియ్య, మరికొందరు నాయకులు ఉన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే చంద్రన్న ఆశయం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 19**

పేదల ఆకలి తీర్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక తీగలగొందిలో అన్న క్యాంటీన్ ను శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పునః ప్రారంభించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం అన్న క్యాంటీన్ లను మూసివేసి పేదల కడుపు కొట్టిందని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ పునః ప్రారంభిస్తావని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు కనిగిరిలో అన్న క్యాంటీన్ పునః ప్రారంభించామని అన్నారు. ఈప్రాంతంలో అన్న క్యాంటీన్ ప్రారంభించడం వలన ఎందరో పేదలకు ఆకలి తీర్చుమని అన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ లో శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి శేషయ్య, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, వాజితా అహ్మద్ భాష తదితర టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖాధికారిని

**పలమనేరు సెప్టెంబరు 19 (పెన్ పవర్):**

రూరల్ మండల పరిధిలోని మొరం,నక్కపల్లి గ్రామాల నందు

ఈ పంటలో ఈ కేవైసీ మరియు వేరుశనగ పంటలను స్థితిగతులను జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు నాగపద్మిని పరిశీలించారు.

ఈసందర్భంగా ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వేరుశనగ పంట వాడుముఖం పడుతుందని,కావున రెండుశాతం యూరియా ద్రావణాన్ని అనగా 20గ్రాముల యూరియాను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. తద్వారా మొక్కకు బెట్టను తట్టుకొని నిలబడే శక్తి వస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల వ్యవసాయ శాఖాధికారిని సంధ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ రహదారిలో చీకటి పడితే..

# వీధి దీపాల వెలుగుల జాడేది...?

### పోలీస్, విద్యుత్ శాఖల అధి కారుల కార్యాలయాలు కూత వేటు దూరంలోనే...,

### ప్రమాదాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్నా..?, స్పందించ రెందుకో...?

### కలెక్టర్ సార్ అయినా కని కరం చూపుతారా.?

### క్షణం క్షణం.., అనుక్షణం.., ప్రతి క్షణం.,భయం భయం.!,





**చీరాల, సెప్టెంబర్ 19,పెన్ పవర్**

క్షణం క్షణం.., అనుక్ష ణం.., ప్రతి క్షణం.,భయం భ యం.!,గా, ఆ రహదారిలో వెళ్లేందుకు వాహన చోదకులు బెంబేలెత్తిపోతున్నారు. చీకటి పడితే చాలు..,అంతా అంధకా రమయమే.., అలా అని చెప్పి, అదేదో మారుమూలన ఉన్న రహదారి కాదు. ఒంగోలు నుం డి బాపట్ల వైపు వెళ్లే జాతీయ రహదారి. అదే జాతీయ రహ దారి ఎన్. హెచ్.- 216., చీరా లపరిధిలోని, ఆ జాతీయ రహ దారిలోని(బైపాస్ రోడ్) అన్ని జంక్షన్స్ స్టూవర్ట్ పురం - ఈపూ రుపాలెం, తోట వారి పాలెం, హాయ్ రెస్టారెంట్,మన్నం అపా ర్ట్మెంట్, అక్కాయి పాలెం తది తర అన్ని ప్రధాన కూడళ్ళలో, నైట్ టైమ్ లైట్స్ వెలగడం లే దు. చీకటి పడితే వీధి దీపాలు వెలుగక పోవడంతో, ఆయా ప్రధాన కూడళ్ళన్నీ అంధకార మయమై పోతున్నాయి. దాని వల్ల వాహనచోదకులకు, బాగా ఇబ్బంది గా ఉంటుంది. అలానే దొంగతనాలు, మర్డర్లు, మాన భంగాలు జరిగే ప్రమాదం పొం చి ఉంది. ఒంగోలు నుండి జి ల్లాకేంద్రం బాపట్ల కు వెళ్లే, ప్రధా న రహదారి ఈ జాతీయ రహ దారి.ప్రధాన కూడళ్ళలోనే ప ట్టించుకునే తీరిక లేని అధికా రులు,మిగిలినచోట్ల ఏ మాత్రం శ్రద్ధ చూపుతున్నారో, వారి నిర్లక్ష్యం ఏ స్థాయి లో ఉందో, ఇక్కడ పరిస్థితిని బట్టి అర్థం చేసుకోవచ్చు.విద్యుత్ శాఖ డి. ఇ.కార్యాలయం, డీఎస్పీ, టూ టౌన్, రూరల్ సి ఐ లాంటి అధి కారుల కార్యాలయాలు, ఈ లై ట్లు వెలుగని ప్రధాన కూడళ్లకు, కూతవేటు దూరంలో ఉండటం గమనార్హం. అయినా ఏ ఒక్క అధికారి దృష్టి సారించకపోవ డం, వారి దృష్టికి సమస్య రాక పోవడం, కడు విచిత్రంగా ఉం ది. నేరాలు చేసే వారికి బాగా అనుకూలం గానూ, అసాంఘి క కార్యకలాపాలు నిర్వహించే వారికి,అనువుగా ఉంటుందని తెలిసినా, పట్టించుకున్న నాథు డే లేరు. కనీసం కలెక్టర్ సార్ అయినా కనికరం చూపి, సమ స్యపరిష్కారానికి చొరవచూపు తారన్న ఆశాభావాన్ని ప్రజలు, ప్రత్యేకించి వాహనచోదకులు వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్ర ధాన కూడళ్ళలో, వీధి దీపా లు వెలిగేలా, వీధి దీపాల వెలుగులు రాత్రి సమయాల్లో నిరంతరం వెదజల్లేందుకు, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చేలా, జిల్లా కలె క్టర్ సార్ అయినా స్పందిస్తారే మో వేచిచూడాల్సిందే...!?

## పొదిలిలో నూతన బస్సులను ప్రారంభించిన కందుల







**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 19**

పొదిలిలో గురువారం నాడు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నూతన బస్సులను ప్రారంభించారు పొదిలి ఆర్టీసీ డిపోకు రెండు కొత్త సూపర్ లగ్జరీ బస్సుల కేటాయింపు జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ పొదిలి డిపోకు కేటాయించిన రెండు నూతన బస్సులను ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు అలాగే ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రవాణా పరమైన సేవలను అందించాలని నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు రవాణా పరంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని నారాయణరెడ్డి చెప్పారు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు అవసర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆర్టీసీ అధికారులకు సూచించారు పొదిలి డిపోకు కేటాయించిన నూతన బస్సులను ఎమ్మెల్యే నారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు అలాగే ఎమ్మెల్యే నారాయణరెడ్డి కొద్దిసేపు నూతన బస్సును తానే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ పట్టణంలో సందడి చేశారు ముందుగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి పొదిలిలోని ఆర్టీసీ డిపో ప్రాంగణానికి చేరుకోగానే, డిపో మేనేజర్ జే సుందర రావు పుష్పగుచ్చం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బందితోపాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## గణనాథుని నిమజ్జనా కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్




**పెన్ పవర స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 19:**

నిమజ్జనానికి స్వామివారిని తరలిస్తున్న పెద్ది సుబ్రహ్మణ్యం బ్రదర్స్ ను అభినందిస్తున్నానని మాజీ ఎమ్మెల్సీ,బీజేపీ రాష్ట్ర నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బాపట్ల పట్టణం చిల్ రోడ్ వద్ద వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణనాథులను ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కనక తప్పెట్లతో స్వామివారి వద్దకు సతీష్ ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికారు.

## భారీగా ఎస్.డి.ఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ ఫైర్ బ్రాండ్ మాదిగాని గురునాథం జన్మది నోత్సవ వేడుకల ఏర్పాట్లు

**చీరాల, సెప్టెంబర్ 19, పెన్ పవర్**



చీరాలకు చెందిన ప్రముఖ నేత, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, ఫైర్ బ్రాండ్ మాదిగాని గురునాథం, జన్మదినోత్సవ వేడుకల ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ఈనెల 20వ తేదీ గురునాథం పుట్టినరోజు సందర్భంగా,రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. పలు సా మాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు, దళిత నేతలు, ఆయన అభిమానులు భారీ ఏర్పాట్లు చేశారు.

## తుమ్మల బైలు గూడెం వైద్య శిబిరం.. డాక్టర్ యం. యగ్నిక్





**పెద్దదోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 19**

మండల పరిధిలోని చింతల ప్రాధమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం.యగ్నిక్ గారి ఆధ్వర్యంలో గురువారం నాడు తుమ్మల బయలు గూడెం నందు వైద్య శిబిరము నిర్వహించటము జరిగినది. జ్వరము,జలుబు,దగ్గు లతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయటం జరిగినది.ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చి న నీటిని మాత్రమే త్రాగాలని ,వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ను కూడా పాటించాలని తెలియజేశారు. స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల ను సందర్శించి చిరు వ్యాధులతో బాధపడుతున్నవిద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇవ్వటము జరిగినది.విద్యార్థులకు ఆరోగ్య విద్యను అందించడం జరుగినది. వంట శాలాను పరిశీలించి తగు సూచనలు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్ వై,కే. సత్యనారాయణ రెడ్డి,కే. పద్మావతి,వైద్య సిబ్బంది ఏ. భరత్ భూషణ్,యం.నాగలక్ష్మి,బి.సుబ్బాయమ్మ, పాటశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## వరద ప్రాంత విద్యార్థులకు ఐలవరం ఉపాధ్యాయుడు చేయూత



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 19**

భట్టిప్రోలు మండలం పెసర్లంక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్లో ఉపాధ్యాయులు ప చ్చారు హరికృష్ణ రూ 20వేల విలువ కలిగిన దుస్తులు, తదితర వస్తువులను అందించారని ఐలవరం ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహన్ రావు తెలిపారు.గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెసర్లంక,గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు గల పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న 66 మంది విద్యార్థులకు దుప్పట్లు,నోట్ పుస్తకాలు,స్టేషనరీ అందించడమైనదన్నారు. ముంపు గ్రామాలకు చెందిన ఈ పాఠశాల విద్యార్థులకు సహకారం అందించడం ఉపాధ్యాయునిగా ప చ్చారు హరికృష్ణ అభినందనీయమని హెచ్ ఏం అన్నారు.హరికృష్ణ కేవలం విద్యార్థులకు విద్యను బోధించడమే కాక ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనటం ఆనందకరమని, మిగిలిన వారికి ఆదర్శ రాయమని కొనియాడారు. అనంతరం పెసలంక ప్రైమరీ పాఠశాలలో నోట్ బుక్స్ పెన్సన్లు తదితర సామాన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెసర్లంక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డేగ యోగితను అభినందించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 19**

కావలి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు మెడిసిన్ పీజీ నందు రాష్ట్ర స్థాయిలో 57వ ర్యాంకును సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన యోగితను గురువారం మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి గృహానికి వెళ్లి యోగితను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఆర్డీవోకు అందించిన గోవింద దివ్యధామం చారిటబుల్ ట్రస్ట్



**పలమనేరు సెప్టెంబరు 19 (పెన్ పవర్):**

విజయవాడ వరద బాధితుల చేయూత నిచ్చేందుకు పలమనేరుకు చెందిన గోవింద దివ్యదామం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తమ వంతు సాయంగా 40వేల రూపాయలకు సంబంధించిన చెక్కును గురువారం ఆర్డీవో మనోజ్ రెడ్డికి అందచేశారు.ఇందులో శ్రీవాణి,మధు కళాశాలల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి రెడ్డి పదివేల రూపాయలు అందజేశారని ఇదేవిధంగా దాతలు అందజేయడంతో 40 వేలరూపాయలు పైచిలుకు సంబంధించిన చెక్కును బాదితుల సహాయార్థం అందజేశామని ట్రస్ట్ సభ్యులు మిలిటరీ సిద్దయ్య తెలిపారు.

## దుకాణాల అభివృద్ధికి చర్యలు





**పొన్నూరు: పెన్ పవర్ సెప్టెంబర్ 19**

పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాల అభివృద్ధికి వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాల రమేష్ బాబు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ దుకాణాలకు లీజుకు టెండర్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా టెండర్ ప్రక్రియలో పాల్గొన్న వ్యాపారులు దుకాణాలలో సమస్యలను కమిషనర్ కు తెలిపారు. శిథిలావస్థకు చేరి అధ్వానంగా ఉన్నాయని, వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ త్వరలోనే దుకాణాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, దుకాణదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్వో వెంకటేశ్వరరావు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యానికి ప్రాధాన్యతనివ్వాలి

**పొన్నూరు: పెన్ పవర్ సెప్టెంబర్ 19**

పట్టణంలో ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించేందుకు పారిశుద్యానికి అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పరిశుద్ధ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, డి ఈ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.



# బోర్లను పరిశీలించినయ ఆర్డబ్ల్యూ ఎస్ డి ఈ.నవ కిషోర్

**పెద్దదోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 19**

మండల కేంద్రంలో భూగర్భ జలాలు ఎండిపోయి, కొన్నిచోట్ల మోటర్లు మరమత్తులకు గురై నీటి కొరత ఏర్పడటంతో, యర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్ డిఈ, నవ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, భ్రమరాంబికా దేవి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గురువారం నాడు స్థానిక ఎస్సీ పాలెం లోని బోర్లనుపరిశీలించారు, ఎస్సీ పాలెం లోని మూడు బోర్లనుపరిశీలించారు, భూగర్భ జలాలు ఎండిపోవడంతో నూతనంగా ఎన్ని పైపులు వేసినప్పటికీ నీరు తక్కువగా వస్తుండటంతో స్థానికులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు, ఈ క్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ మరమ్మతులు చేయించి నీటిని అందించడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు, అదేవిధంగా ఫారెస్ట్ గెస్ట్ హౌస్ కు వెళ్లే దారిలో గల రెండు బోర్లనుపరిశీలించారు, నూతనంగా ఎస్సీ మాల పాలెం లో వేసిన బోర్ ను పరిశీలించి పైపులైను వేయించినట్లయితే కొంతమేర నీటి కొరత తగ్గుతుందని తెలియజేశారు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ



మాట్లాడుతూ నీటి కొరత ఏర్పడిన ప్రదేశాలలో ప్రస్తుతం నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు, గ్రామపంచాయతీ సిబ్బంది, మిద్దె రంగస్వామిని, పందిటి కిరణ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్, డి ఈ నవ కిషోర్,



ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, భ్రమరాంబికా దేవి, గ్రామ సచివాలయ సిబ్బంది శేషిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో ఆడ శిశువుకు జన్మనిచ్చిన గర్భవతి ఫిర్దౌసి

**ఎడమకల్లు చెందిన ఫిర్దౌషిని కాన్పు కొరకు గిద్దలూరు ఆసుపత్రికి తరలిస్తున్న 108 సిబ్బంది**

**మార్గ మధ్యలో పొదులకుంటపల్లి వద్ద 108 వాహనంలోనే సిబ్బంది సహకారంతో ఆడ శిశువుకు జన్మనిచ్చిన మహిళ**

**తల్లి బిడ్డ క్షేమం- గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చిన 108 సిబ్బంది**

**108 ఈఎంటి గురువయ్యకు, పైలెట్ ఖాజావలికి ధన్యవాదాలు తెలిపస పిర్దౌసి, కుటుంబ సభ్యులు**



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 19**

పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108 వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆ గర్భవతి 108 వాహనం లోనే ఆడ శిశువుకు జన్మనిచ్చిన సంఘటన గురువారం జరిగింది. 108 వాహనం ఈఎంటి గురువయ్య ,పైలట్ ఖాజావలి తెలిపిన వివరాల మేరకు కొమరోలు మండలం ఇడమకల్లు గ్రామానికి చెందిన ఫిరదౌసి అనే గర్భవతి పురిటి నొప్పులతో బాధపడుతున్నదని, వెంటనే గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో పిరదౌసి సోదరి 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే కొమరోలు నుంచి ఈఎంటి గురువయ్య, పైలట్ ఖాజావలి 108 వాహనంతో ఎడమకలు గ్రామానికి చేరి పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భవతిని 108 వాహనంలో ఎక్కించుకొని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో పొదలకుంటపల్లి గ్రామ సమీపంలో ఆమెకు నొప్పులు ఎక్కువయ్యాయి. దీనితో సిబ్బంది వాహనం ఆపి వాహనంలో గల మహిళ సహకారంతో ఆమెకు సేవలు అందించి, కాన్పు చేశారు .దీనితో పిరదౌసి 108 వాహనంలో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ,వారిని తమ వాహనంలో గిద్దలూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిచేర్పించామని ఈఎంటి గురువయ్య, పైలట్ ఖాజావలి తెలిపారు. 108 వాహన సిబ్బంది సకాలంలో స్పందించి పుట్టినప్పులతో బాధపడుతున్న గర్భవతికి కాన్పు చేసిన గురువయ్య, ఖాజావలిని పిరదౌసి, ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇక ఎడమ కళ్ళు గ్రామ ప్రజలు కూడా 108 వాహన సిబ్బందిని అభినందించారు.

## 100 రోజుల ప్రజాపాలనలో...

# కోటి ఆశలు..కొండంత భరోసా

**ప్రగతి పథం..సకల జనహితం -ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 19:**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అగాథంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే ప్రయత్నం చేస్తూనే, సామాన్యులు, బాధితులకు ఉపశమనం కలిగించడానికి కూటమి ప్రభుత్వం తొలి 100 రోజుల్లో గట్టి ప్రయత్నం చేసిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో అనూహ్య రీతిలో గ్రాండ్ విక్టరీ కొట్టిన కూటమి సర్కార్.. తమ ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తోందని వెల్లడించారు.

**ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన..:** 100 రోజుల కాలం స్వల్ప వ్యవధే అయినా కొన్ని ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను ఈ కొద్దిరోజుల్లోనే ఈ ప్రభుత్వం చేపట్టిందని బాలాజి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల పింఛన్లు రూ. వెయ్యి పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకుంటే మొదటి నెలలోనే ఆ పింఛన్లను ఒకేసారి రూ.వెయ్యి పెంచి రూ. నాలుగు వేలు చేశారని, .దీంతో మూడు నెలల బకాయి కలిపి పేదలకు రూ. ఏడు వేలు ఒకేసారి ఇచ్చారని వెల్లడించారు. . ప్రభుత్వ ఉద్యోగులకు కూడా చాలాకాలం తర్వాత మొదటి తేదీనే జీతాలు అందడం మొద లైందని, వైసీపీ హయాంలో మొదటి రెండు వారాల్లో ఏ రోజున జీతం చేతికి వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. . అధికారంలోకి వచ్చిన రెండో నెలలో కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునర్ ప్రారంభించడం సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు నింపిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రతిష్ఠాత్మక అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు ఊపిరి పోయగలిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు మొదటి దశ పూర్తి కావడానికి రూ. పన్నెండు వేల కోట్లు ఇవ్వడానికి కూడా కేంద్రం అంగీకరించిందన్నారు. ఉచిత ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచారని వెల్లడించారు. విజయవాడ వరదల్లో ప్రభుత్వం బాధితులకు గట్టి ఆసరాగా నిలిచిందన్నారు. సంక్షోభాల్లో రెట్టింపు శక్తితో పనిచేసే చంద్రబాబు ఈ వరదల్లో సర్వం తానై పనిచేశారన్నారు. .100 రోజుల యాక్షన్ ప్లాన్తో ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందిందని పేర్కొన్నారు.

# అన్నదానం అన్నిదానాల కన్నా ఎంతో గొప్పది

**శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్ట ర్ డాక్టర్ తాడివలస దేవరాజు**







**చీరాల, సెప్టెంబర్ 19,పెన్ పవర్**

అన్నదానం అన్ని దా నాల కన్నా ఎంతో గొప్పదని, పేదలకి అన్ని రకాలుగా శ్రీ కా మాక్షి కేర్ హాస్పటల్ తరఫున సేవలను అందిస్తామని, శ్రీ కా మాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవ రాజు తెలియజేశారు. చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ ఓల్డ్ బ్లాక్ ఎంట్రెన్స్ నందు, హాస్పట ల్ కు వచ్చు రోగులకు, ప్రతి రోజూ శ్రీ చైతన్య నిత్య అన్నదా నకార్యక్రమాన్ని, చైతన్య మనో వికాస కేంద్రం డైరెక్టర్ వెంకన్న బాబు ఆధ్వర్యంలో, హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సుభాషిణి సూచనలతో నిర్వ హిస్తున్నా రు. దీనిలో భాగంగా, గురువా రం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ సహకారంతో, నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి, ము ఖ్య అతిథిగా, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు పాల్గొని, స్వయంగా వడ్డించా రు. కార్యక్రమంలో చైతన్య మనోవికాస కేంద్రం డైరెక్టర్ వెంకన్న బాబు, వెన్నెలకంటి శర్మ, నగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ రఫాని ని కలిసిన కమిషనర్ శ్రీ హరి బాబు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 19 :**

మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పి శ్రీహరిబాబు మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పుల్లారావు కలిసిన అనంతరం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ని ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీహరి బాబుని శుభాకాంక్షలు తెలియజేసి మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు అభివృద్ధి విషయంలో రాజు పడే వ్యక్తి కాదని తెలిపారు.చిలకలూరిపేట పట్టణం అభివృద్ధి చందేందుకు మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పట్టణంలో ప్రజల సమస్యలను పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ రఫాని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు మురకొండ మల్లిబాబు.షేక్ అజారుద్దీన్, కొత్త కోటేశ్వరరావు. శానిటరీ ఇనస్పెక్టర్ రమణరావు మేస్త్రీ సతీష్ .తదితరులు ఉన్నారు.

## మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటిపుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ శ్రీహరిబాబు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 19 :**

అనంతపురం కార్పొరేషన్ అదనపు కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ తాజా బదిలీల్లో చిలకలూరిపేట కు బదిలీ అవడంతో నేడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ కమిషనర్ గా పతి శ్రీహరిబాబు బాధ్యతలు చేపట్టిన అనంతరం మాజి మంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాసానికి చేరుకొని వారిని మర్యాదపూర్వకంగా కలసి శాలవ తో సత్కరించరు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని.ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు.మండల తెలుగుదేశం అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్.టీడీపి నాయకులు మురకొండ మల్లిబాబు.షేక్ అజారుద్దీన్,జాకీర్.తదితరులు ఉన్నారు.

## స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 19**

రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఏ తమీం అన్సారియా ఆదేశాల మేరకు స్వచ్ఛత హి 2024 సేవ కార్యక్రమం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో గురువారం స్పెషలాఫీసర్ కే సజన అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సందర్భంగా షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల యొక్క ఉపయోగం, పర్యావరణ పరిరక్షణ యొక్క ఉపయోగాలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు త్రాగునీరు, పారిశుధ్యం పై అవగాహన కల్పించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 19:**
ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం, పరిష్కరించడం ప్రథమ బాధ్యతగా భావిస్తున్నానని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. కర్లపాలెం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కృషిచేస్తోందని గత ఐదేళ్ళ ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని అన్నారు .తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారని అలాంటివారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ని టిడిపి కార్యాలయంలో మండల ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. పెన్షన్ ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు,ఉద్యోగాల కోసం యువత,విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాలతో సమన్వయం చేసుకుని వీలైనంత తొందరగా అందరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి,వాటి స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటరత్నం ఈ ఓ పిఆర్డి ఎలీషా బాబు మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు జడ్పిటిసి సభ్యులు పిట్ల వేణుగోపాల్ రెడ్డి టిడిపి నాయకులు పమిడి భాస్కరరావు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ కన్వీనర్ పమిడి రవీంద్ర ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర్ణమి సామూహిక హారతులు



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 19**
భాద్రపద శుద్ధ పౌర్ణమి ని పురస్కరించుకొని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో 17,18 తేదీలలో దేవాలయాల్లో ఘనంగా పౌర్ణమి సామూహిక హారతులు నిర్వహించినట్లు జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పూర్వం నుండి కూడా పౌర్ణమికి హిందూ ధర్మంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నదని,పౌర్ణమి ధ్యానం,పౌర్ణమి సామూహిక హారతి వల్ల దృష్టి దోషాలు తొలగి శుభాలు కలుగుతాయని, కర్పూరాన్ని తగు రీతిలో వెలిగించటం ద్వారా సైన్స్ పరంగా కూడా కనులు నాసికా రంధ్రాలు ఊపిరితిత్తులు శుభ్రపడతాయన్నారు. వాతావరణంలో చెడు క్రిములు చనిపోయి ఆక్సిజన్ శాతం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారక్ లు చింతల మురళీకృష్ణ,అక్కల సుబ్బారెడ్డి, దండుప్రోలు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు

**టి కిషోర్ బాబు**



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 19**
నూతన పామూరు ఎస్సైగా టి కిషోర్ బాబు బాధ్యతలు స్వీకరణ పట్టణ పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా టి కిషోర్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఒంగోలు వన్ టౌన్ ఎస్సైగా పనిచేశారు. సాధారణ బదిలీపై పామూరు ఎస్సైగా నియామకం. ఈ సందర్భంగా టి .కిషోర్ బాబు మాట్లాడుతూ పేకాట ప్రత్యేకంగా నిఘా ఉంచుతానని తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై నిరంతర పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. అలాగే మాదగద్రవ్యాలు గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపుతామని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉంటామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు ప్రజా సమస్యలపై స్వయంగా సంప్రదించవచ్చని తెలిపారు.

## నేడే “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 19**
రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వ 100 రోజుల పాలనలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం శుక్రవారం ఉదయం 10.00 లకు గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు . ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొననున్నారని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.



## సైన్స్ ల్యాబ్‌కు ఐరన్ సెల్ఫ్ బహుకరణ

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 19:**
పాఠశాల సైన్స్ ల్యాబ్ కు అవసరమైన ఐరన్ సెల్ఫ్ ను పాఠశాల ఉపాధ్యాయులు శివరామకృష్ణ బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అరుణకుమారి తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన యువ శాస్త్ర ఉపాధ్యాయులు కె శివరామకృష్ణ ఈనెల 30 న పదవీ విరమణ చేయు సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రయోగశాలకు జీవ శాస్త్ర నమూనాలను భద్రపరిచేందుకు వీలుగా ఉపయోగపడే రూ 10 వేల విలువ కలిగిన ఇనుప అలమరాను పాఠశాలకు ఇవ్వటం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అలమరాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అరుణ కుమారి చేతుల మీదుగా పాఠశాలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు,రెడ్డి సుధాకర్ రావు,పి. సుబ్బారావు,కే శివరామకృష్ణ,కే కుటుంబరావు,ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుర్రం మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు. 35 సంవత్సరాల పైబడి సైన్స్ ఉపాధ్యాయులు గా విద్యార్థులను తీర్చిదిద్దటమే కాక(ఇన్స్పైర్)విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన కూచిమంచి శివరామకృష్ణ సేవలను ప్రధానోపాధ్యాయురాలు ఈ సందర్భంగా ప్రశంసించి, శివరామకృష్ణ కు జ్ఞాపికను అందించారు. శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.



# కొమరోలు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు నాయక్

**వెలిగండ్లకు బదిలీపై వెళుతూ స్టేషన్ బాధ్యతలను స్టేషన్ రైటర్ సలీంకు అప్పగించి వెళ్లిన ఎస్సై మధుసూదన్ రావు.**
**ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ షేక్ సలీం నుంచి బాధ్యతలు తీసుకున్న నూతన ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్.**
**శాంతి భద్రతల పరిరక్షణకు అందరి సహకారం అవసరం.**
**జూదాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసి సహకరించాలి.**
**కొమరోలు నూతన ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్.**




**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 19**
కొమరోలుకు నూతన ఎస్సైగా నియమించబడిన ఎం వెంకటేశ్వర్లు నాయక్ గురువారం కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. కొమరోలు ఎస్సైగా పనిచేస్తున్న కే మధుసూదన్ రావు ను వెలిగండ్ల పోలీస్ స్టేషన్కు బదిలీ చేస్తూ, జిల్లా విఆర్ ఉన్న ఎం వెంకటేశ్వర్లు నాయక్ ను కొమరోలు ఎస్సైగా నియమిస్తూ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు బుధవారం మధుసూదన్ రావు కొమరోలు పోలీస్ స్టేషన్ విధుల నుండి విడుదల అవుతూ స్టేషన్ బాధ్యతలను స్టేషన్ రైటర్ షేక్ సలీంకు అప్పగించి వెళ్లారు. కాగా కొమరోలు నూతన ఎస్సైగా నియమించబడిన వెంకటేశ్వర్లు నాయక్ గురువారం కొమరోలు పోలీస్ స్టేషన్కు వచ్చి ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ షేక్ సలీం నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భంగా స్టేషన్ రైటర్ సలీం, కానిస్టేబుళ్లు ,మహిళా కానిస్టేబుల్లు, హోంగార్డులు ,స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సై వెంకటేశ్వర్లు నాయకు స్వాగతం పలుకుతూ ఆహ్వానించి, శాలువా పూలమాలతో సన్మానించారు. అనంతరం ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ , మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరి సహకారం అవసరమని, తాను స్టేషన్ సిబ్బందితోపాటు, అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ,అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి కృషి చేస్తానని తెలిపారు . పేకాట ,మట్కా, నాటు సారా తయారీ ,విక్రయాలు, ఈవ్ టీజింగ్ ,తదితర అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని తమకు తెలియజేస్తూ, వాటిని అరికట్టేందుకు సహకరించాలని, సమాచారం తెలియజేసిన వారి పేర్లను గుప్తంగా ఉంచగలమని ఆయన ఆయన తెలిపారు. తాను మార్కాపురం డివిజన్లోని మార్కాపురం రూరల్ ఎస్సై గా ,అర్థవీడు ఎస్ఐ గా పనిచేశానని వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు.

## తిరుమల లడ్డును అపవిత్రం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 19**
తిరుమల లడ్డూ ప్రసా దంలో ఆవు నెయ్యి కి బదు లుగా, జంతువుల కొవ్వును కల్తీ చేసిన,అప్పటి జగన్ ప్రభుత్వంలోని తిరుమల-తిరుపతి దేవస్థానం చైర్మన్, ఈ. ఒ లను వెంటనే అరెస్ట్ చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస రావు సిఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు వ్రాసిన లేఖలో డిమాండ్ చేశారు. గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో తిరుమల-తిరుపతి దేవస్థానం సభ్యులు గా సిబిఐ కేసులు లలో ముద్దాయిలు గా ఉన్నవారికి, ఎర్రచందనం దొంగలకు,క్రిమినల్ కేసులు ఉన్న వారికి, అత్యంత అవినీతి పరులకు అవకాశం ఇచ్చారన్నారు. శ్రీవారి ఆలయంలో సభ్యులు గా భక్తులకు అన్యాయం జరిగిందన్నారు. అందువల్లే ఇలాంటి అక్రమాలకు పాల్పడిన అధికారులపై,బోర్డు మీద చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కోట్లాది మంది భక్తులు మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్రలు చేశారని, విచారణ జరిపి దొంగల ను అరెస్ట్ చేయాలి అని విజ్ఞప్తి చేశారు. హిందూ మతం మీద జగన్ అనేక కుట్రలు చేశార ని పేర్కొన్నారు.

## చిలకలూరిపేట నూతన మున్సిపల్ కమిషనర్‌గా పి.శ్రీహరిబాబు నేడు బాధ్యతల స్వీకరణ

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 19**
మున్సిపల్ నూతన కమిషనర్ గా పి. శ్రీహరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో రాయలసీమ ప్రాంతంలో కదిరి , రాజంపేట తదితర మున్సిపాలిటీలలో కమిషనర్ గా పనిచేసి ఎన్నికల సమయంలో అనంతపురం కార్పొరేషన్ అదనపు కమిషనర్ గా బదిలీ అయ్యారు. అక్కడ అదనపు కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న పి శ్రీహరిబాబు తాజా బదిలీలలో చిలకలూరిపేటకు బదిలీ అయ్యారు. నేడు చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన చుక్కల గోవిందరావు మాతృశాఖ అయినా సచివాలయానికి వెళ్లిపోయారు. నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీహరిబాబు ను మున్సిపల్ డి.ఈ.ఈ రమణ, ఏ.ఈ లు, జ్యోతి.మున్సిపల్ మేనేజర్ సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# స్వచ్ఛందసంస్థల సహకారంతో పని చేసే ప్రతి పాఠశాల అభివృద్ధియే లక్ష్యం

## హెచ్.ఎం.భవనం బద్రి రెడ్డి -హైస్కూల్ ఆవరణలో హ్యాం డ్ వాష్ స్టేషన్ ప్రారంభం

**వేటపాలెం, సెప్టెంబర్ 19,పెన్ పవర్:**
స్వచ్ఛంద సంస్థల ఆర్థి క సహకారంతో, పని చేసే ప్రతి పాఠశాల అభివృద్ధియే లక్ష్యం గా కృషి చేస్తానని, వేటపాలెం మండలం అక్కాయి పాలెం జె డ్పీ హైస్కూల్ హెచ్.ఎం. భవ నం బద్రి రెడ్డి స్పష్టం చేశారు. అక్కాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు భవనం బద్రి రెడ్డి, తన తల్లిదండ్రులు స్వర్గీయ భవనం వెంకటేశ్వరరెడ్డి, రత్త మ్మల జ్ఞాపకార్థం, చెల్లించిన మార్జిన్ మనీ, ఐ.టి.సి అను బంధ సంస్థ ఫినిష్ సొసైటి చీరా ల బ్రాంచి వారి ఆర్థిక సహకా రంతో, మధ్యాహ్న భోజనం స మయంలో విద్యార్థులు చేతు లు, ప్లేట్లు శుభ్రం చేసుకోవడా నికి, నూతనంగా నిర్మించిన 6 కుళాయిలతో కూడిన హాండ్ వాష్ స్టేషన్ ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఫినిష్ సొసైటి ప్రాజెక్టుమేనేజర్ రాజా, విద్యార్థులతో కలిసి ప్రారంభిం చారు. స్వచ్ఛంద సంస్థల ఆర్థిక సహకారంతో, నేను పని చేసిన ప్రతి పాఠశాలలో, విద్యాభివృ ద్ధికి అనేక కార్యక్రమాలు చేప ట్టడం జరిగిందని హెచ్.ఎం. బద్రి రెడ్డి తెలిపారు.




విద్యార్థు లు అందరూ క్రమశిక్షణతో బా గా చదివి, ఉన్నత స్థాయికి ఎ దగాలని అన్నారు. ఫినిష్ సొ సైటి ప్రాజెక్ట్ టీం లీడర్ రాజా మాట్లాడుతూ,హెచ్.ఎం.బద్రి రెడ్డి, గతంలో ఆది నారాయణ పురం లో, పని చేసిన రోజుల్లో 12 ట్యాప్ లతో అక్కడ హ్యాం డ్ వాష్ స్టేషన్ ను నిర్మించామ ని, విద్యార్థుల అందరు చదు వుతో పాటు, విద్యార్థి దశ నుం డే, సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలని, ఆరోగ్యమే మ హాభాగ్యమని,తరచూ చేతులు శుభ్రం చేసికోవడం ద్వారా, సం పూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చు న్నారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసుల రెడ్డి, అనురాధ, బాలసుబ్రహ్మణ్యం, ఖమరున్నిసా బేగం, విద్యార్థు లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై మండల స్థాయిలో ఉద్యోగులకు అవగాహన



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 19**

గిద్దలూరు మండలంలోని స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం -2005 పై మండల స్థాయి లో ఉద్యోగులకు,రైతులకు, ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అధికార యంత్రంగం లో పారదర్శకత తీసుకురావటం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం వాటి విభాగల్లో ప్రజలకు జవాబుదారీగా ఉండడం, సమాచారంలో పారదర్శకత ఉండాలి, ప్రభుత్వ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడం, పరిమిత ద్రవ్యవనరులను సమర్ధవంతంగా వినియోగించటం అని మండల వ్యవసాయాధికారి వై విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. సాంకేతిక వ్యవసాయాధికారి మహబూబ్ భాష మాట్లాడుతూ 11.మే.2005 న పార్లమెంట్ లో ఆమోదం పొంది, 15.జూన్.2005 న రాష్ట్రపతి ఆమోదంచారన్నారు. సెక్షన్ -3 ప్రకారం సమాచారం పొందడం మీకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దరఖాస్తు చేయడం చాలా సులభం అని వివరించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖధికారి విష్ణు ప్రియ, వెటర్నరీ డాక్టర్ డా. శ్రావణ్, పట్టు పరిశ్రమ అధికారి పాండు రంగస్వామి రెడ్డి, విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన , పట్టు పరిశ్రమ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవలో భాగంగా కంపోస్టు యార్డుకు వ్యర్థాలను తరలించిన మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి






**పలమనేరు సెప్టెంబరు 19(పెన్ పవర్):**

స్వచ్ఛత హీ సేవలో భాగంగా మున్సిపల్ పరిధిలోని రోడ్ల ప్రక్కనున్న ఘన, వ్యర్థపదార్థాల చెత్తను గుర్తించి వాటిని తొలగించి, శుభ్రపరచిన అనంతరం వ్యర్థాలను కంపోస్ట్ యార్డుకు తరలించామని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి గురువారం తెలిపారు.అనంతరం మున్సిపాలిటీ లోని పారిశుద్ధ్య కార్మికులకు వర్తించే ప్రభుత్వ పథకాల గురించి మెప్మా సిబ్బందిచే అవగాహన కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. తరువాత ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించామని కమిషనర్ వివరించారు. ఇందులో మున్సిపల్ శాఖ అధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయిని లత,ఇతర ఉపాధ్యాయనీలు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**పెన్ పవర్ సెప్టెంబర్ 19**

మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం సమాచార హక్కు చట్టం -2005 పైనఅవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం మండల స్థాయి అధికారులకు మరియు రైతులకు మధ్యాహ్నం 2.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది.కావున అందరు అధికారులు పాల్గొని విజయవంతం తెలిపారు.



# వెన్నం పల్లెలో దొంగలు హల్చల్

**రాయపాటి భాస్కర్ రెడ్డి ఇంటిలో నగదు. బంగారు నగలు అపహరణ**

**ఇంటికి తాళం వేసి మరో ఇంటిలో నిద్రించిన భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు**

**ప్రధాన ద్వారం తలుపులు తెరచి లోపలి ప్రవేశించిన దొంగలు**

**బీరువా తెరచి 80000 నగదు రెండున్నర తులం బంగారు నగలు అపహరణ**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ షేక్ సలీం**

**దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించిన గిద్దలూరు సీఐ రామకోటయ్య**

**నల్లగుంట్లలో జరిగిన దొంగతనం సంఘటన మరువకముందే వెన్నం పల్లెలో చోరీ**

**ఆందోళన చెందుతున్న మండల ప్రజలు**









**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 19**

కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామంలో ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యులు సిహెచ్ వెంకటేశ్వర్ రెడ్డి ఇంటిలో జరిగిన భారీ దొంగతనం సంఘటన మరువక ముందే బుధవారం అర్ధరాత్రి తరువాత కొమరోలు మండలం వెన్నంపల్లి గ్రామంలో దొంగలు హల్చల్ చేసిన సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వెన్నంపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో తాము నివాసం ఉంటున్న ఇంటికి బుధవారం రాత్రి తాళం వేసి రోజు వలె ప్రక్కన ఉన్న మరో ఇంటిలో నిద్రించారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత దొంగలు భాస్కర్ రెడ్డి నివాస గృహం వద్దకు వచ్చి పథకం ప్రకారం తాము తెచ్చుకున్న పనిముట్లతో ప్రధాన తలుపులకు వేసిన తాళం పగులగొట్టి లోపలి ప్రవేశించారు. ఇంటిలో గల బీరువాను తెరచి అందులో గల 80,000 రూపాయల నగదు ,బంగారు లాంగ్ చైన్ ,చెవుల పట్టీలు అపహరించుకుని వెళ్లారు. గురువారం ఉదయం భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు నివాసం ఇంటికి చేరుకుని పరిశీలించగా ప్రధాన తలుపులు తెరవబడి ఉన్నాయి. తలుపులకు వేసిన తాళం కనిపించలేదు. దీనితో లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువా తలుపులు తెరిచి ఉండగా బీరువాలోని వస్తువులు, దుస్తులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఇంటిలో దొంగతనం జరిగిందని గ్రహించిన భాస్కర్ రెడ్డి సమాచారాన్ని కొమరోలు పోలీసులకు తెలియజేశారు. కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ షేక్ సలీం తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి,సమాచారాన్ని గిద్దలూరు సీఐ జే రామకోటయ్యకు తెలియజేశారు. సిఐ రామకోటయ్య కూడా వెన్నంపల్లికి వెళ్లి దొంగతనం జరిగిన భాస్కర్ రెడ్డి ఇంటిని పరిశీలించారు. ఇటీవల కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామంలో ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యులు సిహెచ్ వెంకటేశ్వర్ రెడ్డి ఇంటిలో కూడా దొంగతనం జరిగింది. వెంకటేశ్వర రెడ్డి ఇంటిలో దొంగతనం జరిగిన తీరు వెన్నంపల్లి లో భాస్కర్ ఇంట్లో జరిగిన దొంగతనం తీరు దాదాపుగా ఒకే విధంగా ఉన్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. దీనితో ఒకే దొంగల ముఠా రెండు గ్రామాలలో దొంగతనాలకు పాల్పడి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు .తాను పొగాకు పంటను సాగు చేసుకునేందుకు 80000 రూపాయలు సిద్ధంగా ఉంచుకున్నారని, ఆ డబ్బుతో పాటు బీరువాలో దాచుకున్న రెండున్నర తులం బంగారు నగలను కూడా దొంగల అపరించుకొని వెళ్లారని, దీనితో తమకు దాదాపు రెండు లక్షల రూపాయల మేర నష్టం వాటిలిందని బాధితుడు భాస్కర్ రెడ్డి ,అతని కుటుంబ సభ్యులు వాపోయారు. వరుస దొంగతనాలు జరుగుతూ ఉన్నందువల్ల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణాల్లోనే కాకుండా మారుమూల గ్రామాలలో కూడా దొంగలు దొంగతనానికి పాల్పడుతూ ఉండటం పోలీసులకు సవాలుగా మారిందని చెప్పవచ్చు. వెన్నంపల్లి కు చెందిన భాస్కర్ రెడ్డి ఇంట్లో జరిగిన దొంగతనం సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొమరోలు స్టేషన్ హౌస్ ఇంచార్జ్ ఆఫీసర్ షేక్ సలీం తెలిపారు.

### కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న

## వైసీపీ నాయకుడు జోగి రాజాపై కఠిన చర్యలు తీసుకోవాలి



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 19:**

కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచిన సందర్భంగా ప్రభుత్వం ప్రజలందరికీ సుభిక్ష పాలన అందిస్తుంటే బాపట్ల పట్టణానికి చెందిన వైసిపి నాయకుడు జోగి రాజా పని కట్టుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని బాపట్ల పార్లమెంట్ టిడిపి యువత ప్రధాన కార్యదర్శి ఆడే వంశీ తెలిపారు ఈ మేరకు పట్టణ సీఐ అహ్మద్ జానీకి లిఖితపూర్వకంగా జోగి రాజాపై ఫిర్యాదు చేశారు అనంతరం ఆడే వంశీ మీడియాతో మాట్లాడుతూ బాపట్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి అక్రమంగా వస్తువులు చేస్తున్నారని ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తన అనుచరులను పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అక్రమ వసూలు పాల్పడుతున్నారని జోగిరాజా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు ప్రభుత్వ సంస్థలపై తప్పుగా ప్రచారం చేస్తున్న జోగిరాజపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు జోగి రాజా గత వైసిపి ప్రభుత్వం లో ప్రస్తుత ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పై ఇష్టానుసారంగా సోషల్ మీడియా వేదికగా దుర్భాషలాడిన అవేమి పట్టించుకోకుండా బాపట్ల ప్రజల అభ్యున్నతి సంక్షేమం తమ కర్తవ్యం అంటూ అనునిత్యం పాటుపడుతున్న ఎమ్మెల్యే పై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. - పోలీసులు జోగి రాజా పై కేసు నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకోకుంటే పోలీసు ఉన్నతాధికారులను కలుస్తామని ఎస్సీ యువత నాయకులు తెలిపారు సీఐ కి ఫిర్యాదు చేసిన వారిలో 32వ వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు, పట్టణ బీసీ సెల్ సెక్రెటరీ అంకాల శ్రీనివాస్ యాదవ్ , మార్పు ఆనంద్ తదితరులు ఉన్నారు.

## డిఎస్పి పి.శ్రీధర్‌ని కలిసిన ఎస్సై సుమన్




**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 19**

కావలి నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి శ్రీధర్ ని ఆయన కార్యాలయంలో గురువారం కావలి ఒకటో వ పట్టణ ఎస్సై టి.సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయమూర్తి గారు మా మొర ఆలకించి మాకు న్యాయం చేయండి

### న్యాయవాది జయలక్ష్మి నుంచి రక్షణ కల్పించండి

**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 19**

కావలి పట్టణంలోని బుడం గుంట కాలనీలో ఇటీవల వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా కోలాటం వేస్తుండగా చిన్నపాటి గొడవ జరిగిందని దానికి న్యాయవాది జయలక్ష్మి ఆమె అనుచరులు నరేష్, ఉషారాణి ,శారద మాపై దాడి చేసి గాయపరిచారని కావలి ప్రభుత్వ వైద్యశాలలో కూడా చికిత్స పొందామని అయినా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ మాకు న్యాయం చేయలేదని బాధితురాలు షేక్ సోనీ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతూ బుడంగుంట కాలనీలో జరిగిన చిన్న పార్టీ గొడవకు తనపై న్యాయవాది జయలక్ష్మి ఆమె అనుచరులు తీవ్రంగా కొట్టి గాయపరిచారని తెలిపారు. అయితే మమ్మల్నే కొట్టి మా మీదే కేసు నమోదు చేయించి నా భర్తను జైలుకు పంపించారని ఈ విషయంలో మేము ఎటువంటి తప్పు చేయలేదని విలపించారు. కావలి రూరల్ పోలీసులు న్యాయవాది జయలక్ష్మి వైపే మాట్లాడుతూ ఆమె న్యాయవాది అనే భావంతో మా పైనే కేసులు నమోదు చేసి మేము ఇచ్చిన ఫిర్యాదు కూడా తీసుకోలేదని ఆమె వాపోయింది. అలానే మాకు ఎవరైనా సాయం చేస్తున్న మా వైపు ఎవరైనా మాట్లాడుతున్నా వారిపై కూడా న్యాయవాది జయలక్ష్మి కేసు నమోదు చేపిస్తుందని దీంతో మమ్మల్ని పలకరించేందుకు కూడా కొందరు భయపడుతున్నారని తెలిపారు. న్యాయమూర్తులు అన్న,న్యాయవాదులు అన్న మాకు కుటుంబానికి గౌరవం ఉందని మేము చదువుకున్న వాళ్ళం కాదని ఏదైనా తప్పులు ఉంటే మమ్మల్ని మన్నించి న్యాయవాది జయలక్ష్మి నుంచి కాపాడాలని మా కేసును కూడా విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు తాళ్లూరు నాగమణి నల్లగండ్ల కిషోర్ పాల్గొన్నారు.




## మంత్రి రామానాయుడుని కలిసిన ఎమ్మెల్యే కావ్య

**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 19**

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం విజయవాడ లోని వారి క్యాంపు కార్యాలయం లో కలిశారు. అనంతరం కావలి నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సత్య హెల్త్ కేర్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ విజేతలు కి ఘన సన్మానం



**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్ 19:** సత్య హెల్త్ కేర్ జిమ్ ప్రాంగణం లో సెప్టెంబర్ 14,15 తేదిల్లో అమలాపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటిల్లో పెద గంట్యాడ మండలంకు చెందిన సత్య హెల్త్ కేర్ జిమ్ నుండి ముగ్గురు విజేతలు గా నిలిచారు. కండిపల్లి తేజ బంగారు పథకం 370కేజీ లు రికార్డ్ నమోదు చేశారు. అలాగే జి. రాము సిల్వర్ మెడల్ విజేత గా నిలిచారు. కంది పల్లి నవీన్ సిల్వర్ పథకం సాధించారు.వీరికి సత్య హెల్త్ కేర్ జిమ్ అధినేత డాక్టర్ రాజారావు అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధి తిప్పల నాగిరెడ్డి మాజీ శాసన సభ్యుడు మాట్లాడుతూ, సత్య హెల్త్ కేర్ జిమ్ నుండి అనేకమంది క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయి లో బహుమతులు బాడీ బిలిడింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ లో సాధించి, స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు పొందారని తెలియజేశారు.ఈ జిమ్ మన మండలానికే కాదు జిల్లాకే కాదు రాష్ట్రానికి కూడా మంచి పేరు వచ్చేటట్టు క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నాడని అన్నారు. మరియు క్రీడారంగంలో డాక్టరేట్ తీసుకున్న రాజారావు ని కొనియాడారు. చింతల పూడి వెంకటరామయ్య మాజీ శాసన సభ్యుడు, న్యూ పోర్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దాలి బాబు, వై సి పి సీనియర్ నాయకుడు తిప్పల దేవన్ రెడ్డి,74వ వార్డు కార్పొరేటర్ సోషల్ వీడియో కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి,గ్రామ ప్రజల నాయకులు క్రీడాకారులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# డ్రైనేజీ నిర్మాణం పనులు పరిశీలించిన సర్పంచ్ పూర్ణిమ

నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచన



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు, హుకుంపేట/పెన్ పవర్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయితీ దాలిగుమ్మడి గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో సుమారు మూడు లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణం పనులను స్థానిక సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ పరిశీలించారు. నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని గుత్తేదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణిమతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మణ్యా కలెక్టర్ ను సత్కరించిన బుడితి



**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 19:**పార్వతీపురం మన్యం జిల్లా ఎ. కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు గురువారం జిల్లా కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి బొత్స గౌరు నాయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించి పనస మొక్కను అందజేసారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం విజన్ 2047 పథక రచన కోసం జరిగే సమావేశంలో మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని రైతుల తరుపున ఇవ్వాలని తెలిపారు. జిల్లా కలెక్టరు తమను ఆహ్వానించినందులకు సంఘం తరుపున అప్పలనాయుడు ధన్యవాదాలు తెలిపారు.

# చట్రాపల్లి బాధితులకు శాస్త్రవేత్త ఆశ తులాల ఆర్థిక సహాయం

- నగదు అందజేసిన కేజీహెచ్ వైద్యులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 19:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లో ఇటీవల తుఫాను ప్రభావంతో కొండచరియాలు విరిగిపడి తీవ్రంగా గాయపడిన గాలికొండ పంచాయితీ చట్రాపల్లి బాధితులు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని పత్రికల ద్వారా తెలుసుకున్న శాస్త్రవేత్త ఆశ తులాల ఆర్థిక సహాయాన్ని ఆంధ్ర మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ రావు కి పంపించడంతో ఆయన విశాఖ కేజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ శివానంద,వైద్యులు సునీత రజని కుమార్ల ద్వారా బాధిత గిరిజన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

# ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో స్వచ్ఛత హి సేవా పై కమిషనర్ ప్రసంగం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 19 :** స్వచ్ఛభారత మిషన్ ఆదేశాల మేరకు దేశమంతా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలు భాగస్వాములు కావాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆల్ ఇండియా రేడియోలో గురువారం ప్రసంగించారు. స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛత స్వభావం, స్వచ్ఛత సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని ఆయన తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్-2024 లో మొదటి స్థానం మే లక్ష్యంగా ప్రజల సహకా రంతో కృషి చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు. అనంతరం ఆల్ ఇండియా రేడియో అధికారు లతో కలిసి "అమ్మ పేరుతో ఒక మొక్క" అనే నినాదంతో రేడియో స్టేషన్ ఆవరణలో ఆయన మొక్కను నాటి అందరికీ స్పూర్తిని కలిగించా రు.ఈ సందర్భంగా కమిషన ర్ మాట్లాడుతూ విశాఖ నగరం 28 శాతం పచ్చదనం కలిగి ఉం దని, దానిని ప్రజల సహకారం తో 50 శాతం పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తు న్నామన్నారు. ప్రతి ఇంటిలో చెత్తను విభజించి తడి చెత్త నుండి ఎరువును తయా రుచేసి ఆ ఎరువుతో ఇంటి ఆవరణలో మొక్క లను పెంచి నట్లయితే ఆర్థిక లాభం పొందడమే కాకుండా, నగర పచ్చదనానికి దోహదపడుతుం దన్నారు. అలాగే జీవీఎంసీ పలు రోడ్ల సెంటర్ మీడియ న్లలో, కూడళ్ళు, గ్రీన్ బెల్ట్ లలో మొక్కలను నాటి పచ్చదనంతో నందనవనంగా తీర్చిది ద్ది ప్రజలకు ఆహ్లాద కరమైన వాతావరణాన్ని అందించడం జరుగు తుందన్నారు. ముఖ్యంగా యువత మొక్కలను నాటి, చెట్లను పెంచేందు కు ముందుకు రావాల ని కమిషనర్ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం ఆల్ ఇండియా రేడియో స్టేషన్ సుబ్బారావు, ప్రోగ్రామ్ హెడ్ సూర్యప్రకాశరావు, డ్యూటీ ఆఫీసర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన మండల స్పెషల్ ఆఫీసర్ పి. బాల సుందర్ బాబు





- రింతాడ ఏటిడబ్బ్యూ బాలికల పాఠశాల పరిశీలన
- పలు సచివాలయాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.బాల సుందర్ బాబు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తో కలిసి మండలంలో పలు పంచాయితీలలో పర్యటించారు.సంకాడ పంచాయతీలో సచివాలయాన్ని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును,అలాగే రింతాడా పంచాయతీలో సచివాలయాన్ని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును పరిశీలించారు. అనంతరం రింతాడా ఏటిడబ్ల్యు బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో హాజరు కరెక్ట్ గా ఉండాలని అన్నారు. అదేవిధంగా మెనూ కూడా చెక్ చేయడం జరిగింది.పిల్లలకు వండిన ఆహార పదార్థాలను భోజనాన్ని పరిశీలించి రుచి చూడటం జరిగింది.రైస్ క్వాలిటీగా లేకపోవటంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు.తదుపరి పర్యటనకు వచ్చేనాటికి పిల్లలకు పెట్టే రైసు క్వాలిటీగా ఉండాలని మళ్లీ పర్యటనకు వచ్చినప్పుడు పరిశీలిస్తామని స్పెషల్ ఆఫీసర్ వార్డెన్ కు సూచించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి పి బాల సుందర్ బాబు తో పాటు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపిఆర్డి పాపారావు,డిడిఓ అరుణ్ కుమార్, సెక్రటరీ సూర్య పడాల్ రింతాడ సంకాడ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా వైద్యాధికారిణి ఆకస్మిక తనిఖీలు







**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 19 :**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయ పార్వతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఉదయం బంద లుప్పి, మక్కువ, సంబర, మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి రికార్డ్స్, మందుల స్టాక్ పొజిషన్ పరిశీలించి తగిన సూచనలిచ్చారు. ల్యాబ్ తనిఖీ చేసి మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు, నివేదికలు పరిశీలించారు. ప్రతీ నెలా నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు పరిశీలించారు. జ్వరాలు ఎక్కువగా వున్న గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డెమో సన్యాసిరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో పరిసరాలను శుభ్రం చేయించిన సర్పంచ్ ఆర్కే



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 19:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ సచివాలయం సిబ్బంది క్లాప్ మిత్రులతో కలిసి దామనపల్లి గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కుళాయిల వద్ద నీరు నిలువ ఉన్నచోట బ్లీచింగ్ చల్లి తుప్పలను పొదలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉండగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కళ్యాణ్ కృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, సర్వేయర్ బుజ్జిబాబు, సచివాలయం ఏఎన్ఎం శాంతి,క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 19**

మండల కేంద్రమైన కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 16 వ విడత సామజిక తనిఖీ ప్రజా వేదికను గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పీడి అర్జున్ రావ్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు.2023 ఏప్రిల్ నుండి 2024 ఏప్రిల్ వరకు మండలంలో జరిగిన వివిధ పనులపై నివేదికలను ప్రజా వేదిక ద్వారా చదివి వినిపించారు.మండలం మొత్తం మీద 611 పనులు చేసినట్లు తెలియచేశారు. ఈ పనులకు గాను మండలం మొత్తం మీద రూ.12 కోట్ల 57లక్షల 74,236 రూపాయలు ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ పనులపై గ్రామాలలో ఆడిట్ బృందం తనిఖీ నిర్వహించగా పని ప్రదేశంలో కొలతలు వ్యత్యాసం,మస్టర్లు రుద్దడం కొట్టివేతలు, మొక్కలు లేనట్లు ఆడిట్ బృందం వెల్లడించారు.ఈ సందర్భంగా పిడీ అర్జున్ రావ్ ఉపాధి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ..సిబ్బంది పనుల విషయంలో,కూలీలు చేసిన పని కొలతల్లో వ్యత్యాసం లేకుండా ఉండేలా చూసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి ప్రజా వేదిక ద్వారా పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ ఝాన్సీ రాణి,ఏపీడీ నిర్మలా దేవి, ఎస్ఆర్పి మూర్తి,ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి,ఏపివో బుల్లెనరావ్, డీఆర్పీలు,ఉపాధి హామీ సిబ్బంది,కూలీలు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త 'పూటుకూరు' ఆకస్మిక మృతి



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 19**

ప్రముఖ వ్యాపారవేత్త, భట్టిప్రోలు కూరగాయల మార్కెట్ హోల్సేల్ కమిషన్ ఏజెంట్ పూటుకూరు వెంకటేశ్వర స్వామి(స్వామి)(70) అనారోగ్య కారణాల దృష్ట్యా గురువారం ఉదయం ఆకస్మిక మృతి చెందారు. ఈయన 1970 దశ కము నుండి స్వర్గీయ కూరగాయల కమిషన్ ఏజెంట్ మానేపల్లి నరసింహారావు శిష్యరికంలో వెజిటబుల్ వ్యాపారంలో ప్రవేశించారు. అంచలంచెలుగా వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకుని,పండ్ల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. ఈయన మార్కెట్ లోనే కాక,వారం రోజుల్లో ఎక్కడ కూరగాయల సంతలు ఉన్న అక్కడికి ఈయన కూరగాయలు తన మనుషులతో పాటు వ్యాపారం చేయించి ప్రజలకు చేరువయ్యారు. ఈయనకు భార్య నలుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. స్వామి మృతిని తెలుసుకున్న గ్రామానికి చెందిన తూనుగుంట్ల సాయిబాబా, ఖలీం భాషా, తూనుగుంట్ల ఉమామహేశ్వరరావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు,గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు స్వామి మృతదేహాన్ని సందర్శించి,శ్రద్ధాంజలి ఘటించి,పూలమాలు వేసి,కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం.

- పౌష్టిక ఆహారంతోనే వ్యాధుల నివారణ.
- ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.






**అరకులోయ పెన్ పవర్ 19:**ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అధ్యక్షతన గురువారం పౌష్టికాహార మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు.డిమిలో భాగంగా మండల ఐ సి డి ఎస్. శిశు సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సిమంతలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే,రేగం మత్స్యలింగం పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణి స్త్రీలకు పాలు, పండ్లు, గుడ్లు, పప్పులు అందించి, పౌష్టిక ఆహారంతోనే అన్నీ వ్యాధులకు నివరణాని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అరకులోయ జెడ్పీటీసీ సభ్యులు,శెట్టి రోషిణి,మండలం అభివృద్ధి అధికారి ఎంపిడిఓ.వెంకటేష్.పద్మాపురం పంచాయితీ సర్పంచ్ పెట్టేలి సుస్మితా.మండల ఎంపీటీసీ సభ్యులు.రాంమూర్తి.
కిల్లో నోబో.స్వభి రామచందర్.సమర్ది సత్రుగుణ.ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడుతులలో మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన.

- 6.40 లక్షల రూపాయలతో ట్యాంక్ నిర్మాణానికి పూజ కార్యక్రమం.
- పనసపుట్టు పంచాయతీ సర్పంచ్ జనం నోయిన, ఎంపిటిసి బజంగి కమల.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 19.**మండలంలో గల పనసపుట్టు పంచాయితీ, కడుతుల గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు 6.40 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి పంచాయతి సర్పంచ్ జనం నోయిన, ఎంపీటీసీ భజంగి కమల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జల్ జీవన్ మిషన్ నిధులు 6.40 లక్షల రూపాయల నిధులతో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి పూజ కార్యక్రమం చేసి పనులు ప్రారంభించమని, నిర్మాణం పూర్తయితే పైపులైన్ల ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కలిగించవచ్చు అన్నారు. నీటి ట్యాంక్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులో తేవాలని, ట్యాంకు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్ కు వారు సూచించారు. ఈ ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తి అయ్యి పైపులైన్ల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా అయితే గ్రామంలో గల మహిళలకు నీటి కష్టాలు తీరుతుందని వారు గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ముక్త, వైసీపీ నేత జె తిరుపతిరావు, రఘురాం నీలాంబరం, త్రినాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్ పై వ్యాసరచన పోటీలు.

**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 19:** కమిషనరేట్ ఆఫ్ కాలిజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ మిషన్" స్వచ్ఛత హి సేవలో" భాగంగా ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో వ్యాచరచన పోటీలు నిర్వహించారు. మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో గురువారం




"స్వచ్ఛతా హి సేవా" అను అంశం మీద కమిషనరేట్ ఆఫ్ కాలి జియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల పర్యవేక్షణలో పలువురు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రారంభమైన మణ్య ఇసుక సరఫరా






- భామిని మండలం కాట్రగడ స్టాక్ పాయింట్ గా సరఫరా ప్రారంభం

**పార్వతీపురం/ భామిని పెన్ పవర్ సెప్టెంబర్ 19 :** జిల్లాలో ఉచిత ఇసుక సరఫరా ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం ఇసుక పోర్టల్ ను ప్రారంభించడంతో జిల్లాలో తక్షణం ఇసుక సరఫరా ప్రారంభమైంది. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. భామిని మండలం కాట్రగడలో లాంఛనంగా ప్రారంభించారు. ఇసుకను పొందుటకు వినియోగదారులు ఆన్లైన్లో http://www.sand.ap.gov.in / పోర్టల్ లో బుక్ చేసుకోవాలి. ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న వారికి సరఫరా చేయుటకు సిద్ధం చేసారు. వినియోగదారు స్వయంగా లేదా గ్రామ సచివాలయం వద్ద నమోదు చేసుకోవచ్చు. పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి అన్నారు.

కాట్రగడ వద్ద తవ్వకాలు చేపడుతూ ఇసుక నిలువ యర్డుని ఏర్పాటు చేశారు. కాట్రగడ్డ వద్ద 1,05,300 మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యంగా ఉంది. ఇసుకను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఇసుక తవ్వకాలు, నిర్వహణ తదితర ఖర్చుల కింద 270 రూపాయలుగా అంచనా వేశారు. ఈ మొత్తాన్ని, నిర్దేశిత రవాణా చార్జీలు చెల్లించి ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లవచ్చు.

జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక అవసరం ఉన్నవాళ్లు ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవాలని చెప్పారు. ఇసుక పొందుటకు కేవలం తవ్వకాలు, నిర్వహణ, రవాణా చార్జీలు మాత్రమే భరించాలని ఆయన స్పష్టం చేశారు. కేవలం నమోదు చేసుకున్న వాహనాలు మాత్రమే అనుమతించడం జరుగుతుందని, ఇతర వాహనాలను అనుమతించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఇసుక నిర్వహణ చేయడం జరుగుతుందని, ఆ మేరకు అందరూ చర్యలు చేపట్టాలని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ఇసుకను ఎద్దుల బండితో తీసుకు వెళ్ళవచ్చని ఆయన సూచించారు. జిల్లాలో ప్రభుత్వ గృహ నిర్మాణ పనులకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా వాసులు తమ అవసరాలకు పోర్టల్ లో బుక్ చేసుకోవాలని కోరారు. వినియోగదారులు చెల్లించాల్సిన ఖర్చులు, రవాణా ఖర్చులు ఆయన తెలిపారు. వాటి వివరాలు

**వినియోగదారులు చెల్లించాల్సిన ఖర్చులు**

-ఒక టన్ను ఇసుక తవ్వకం ఖర్చు రూ.270,
-ట్రాక్టర్ (4.5)టన్ను ఇసుక తవ్వకం ఖర్చు రూ.1215
-6 టైర్ల లారీ (10) టన్ను ఇసుక తవ్వకం ఖర్చు రూ.2,700
-10 టైర్ల లారీ (18) టన్ను ఇసుక తవ్వకం ఖర్చు రూ.4,860
-12 టైర్ల లారీ (20) టన్ను ఇసుక తవ్వకం ఖర్చు రూ.5,400
-14 టైర్ల లారీ (25) టన్ను ఇసుక తవ్వకం ఖర్చు రూ.6,750

**రవాణా చార్జీల వివరాలు**

వినియోగదారులు సొంత వాహనాలు వినియోగించుకోవచ్చు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రవాణాను వినియోగించుకోవచ్చు అన్నారు.
10 కిలో మీటర్లు దూరం వరకు ట్రాక్టర్ (4.5 టన్నుల) కు ఒక కిలో మీటరు వరకు రూ .13 .50., 6 టైర్ల ట్రక్ (10 టన్నుల)కు కిలో మీటరుకు రూ.10.70, 10/12/14 టైర్ల ట్రక్ (18/20/25/30/35 టన్నుల)కు కిలో మీటరుకు రూ.9.40.,
11 నుండి 20 కిలో మీటర్లు దూరం వరకు ట్రాక్టర్ (4.5 టన్నుల) కు ఒక కిలో మీటరు వరకు రూ .12.80., 6 టైర్ల ట్రక్ (10 టన్నుల)కు కిలో మీటరుకు రూ.10.20, 10/12/14 టైర్ల ట్రక్ (18/20/25/30/35 టన్నుల)కు కిలో మీటరుకు రూ.8.90.,
21 నుండి 30 కిలో మీటర్లు దూరం వరకు ట్రాక్టర్ (4.5 టన్నుల) కు ఒక కిలో మీటరు వరకు రూ .12.80., 6 టైర్ల ట్రక్ (10 టన్నుల)కు కిలో మీటరుకు రూ.10.20, 10/12/14 టైర్ల ట్రక్ (18/20/25/30/35 టన్నుల)కు కిలో మీటరుకు రూ.8.90.,
31 నుండి 40 కిలో మీటర్లు దూరం వరకు ట్రాక్టర్ (4.5 టన్నుల) కు ఒక కిలో మీటరు వరకు రూ .12.80., 6 టైర్ల ట్రక్ (10 టన్నుల)కు కిలో మీటరుకు రూ.10.20, 10/12/14 టైర్ల ట్రక్ (18/20/25/30/35 టన్నుల)కు కిలో మీటరుకు రూ.8.90.,
40 నుండి 80 కిలో మీటర్లు దూరం వరకు ట్రాక్టర్ (4.5 టన్నుల) కు ఒక కిలో మీటరు వరకు రూ.6.30., 6 టైర్ల ట్రక్ (10 టన్నుల)కు కిలో మీటరుకు రూ.6.30, 10/12/14 టైర్ల ట్రక్ (18/20/25/30/35 టన్నుల)కు కిలో మీటరుకు రూ.6.30.,
80 ఆ పైన కిలో మీటర్లు దూరంకు 6 టైర్ల ట్రక్ (10 టన్నుల)కు కిలో మీటరుకు రూ.3.50, 10/12/14 టైర్ల ట్రక్ (18/20/25/30/35 టన్నుల)కు కిలో మీటరుకు రూ.3.50 చార్జీలు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక,జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, జిల్లా భూగర్భ గనులు శాఖ అధికారి కె శ్రీనివాస రావు, జిల్లా రవాణా అధికారి టి దుర్గా ప్రసాద్, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగ అధిపతి శ్రీరామ మూర్తి, సహాయ జియాలజిస్ట్ కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రత డ్రైవ్ ఆదర్శవంతంగా జరగాలి...






- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 19 :** స్వచ్ఛతా హి సేవ 2024 భాగంగా పరిశుభ్రత డ్రైవ్ ఆదర్శవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా అంతటా పరిశుభ్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో సమష్టి కార్యాచరణ, పౌరులలో భాగస్వామ్య స్ఫూర్తితో ముందడుగు వేయాలని ఆయన సూచించారు. సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతూ, పరిశుభ్రత లక్ష్య సాధన ధ్యేయం కావాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని మరింత చక్కగా నిర్వహించి పరిశుభ్రమైన పరిసరాలను ఏర్పాటు చేయాలని గురువారం ఒక సందేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞలు, డంప్‌ల గుర్తింపు తొలగింపు వంటి కార్యకలాపాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన చెప్పారు. మొక్కల పెంపకం, అవగాహన, ర్యాలీలు, పరిశుభ్రత డ్రైవ్, పార్కులను శుభ్రపరచడం, నిర్వహణ, వర్షపు నీటి నిల్వ, నిర్మాణాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు, రహదారుల శుభ్రత, తాగునీటి నిర్మాణాల శుభ్రత, నిర్వహణపై అవగాహన తదితర కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు.

గురువారం జిల్లా వ్యాప్తంగా పరిశుభ్ర కార్యక్రమాలు జరిగాయి. పురపాలక సంఘాల పరిధిలో వార్డుల్లోనూ, గ్రామ పంచాయితీల్లోనూ గ్రామ గ్రామాల్లో వివిధ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. సచివాలయ సిబ్బంది ఇందులో ప్రధానంగా పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు ఆయా మండలాల్లోనూ, పంచాయతీలోనూ కార్యక్రమాలను పక్కాగా రూపకల్పన చేశారు. గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం, తుప్పలను శుభ్రం చేయడం, కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం, లార్వా నాసిన కార్యక్రమాలు, ఆయిల్ బాల్స్ వివిధ నీటి వనరుల ప్రదేశాల్లో విడుదల చేయడం పెద్ద ఎత్తున చేపట్టారు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో ఇందులో భాగస్వామ్యమై గ్రామాల్లో సహకారాన్ని అందజేశారు. వైద్య ఆరోగ్యశాఖ పలు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలను అందించారు. మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు దీన్ని పర్యవేక్షణ చేశారు.



## మాకు ఉపాధ్యాయుడిని నియమించండి

గుడివాడ ప్రజల అభ్యర్థన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మొండిగడ్డ పంచాయతీ పరిధిలో గల గుడివాడ గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామస్తులు ఒక ప్రకటన విడుదల చేస్తూ గుడివాడ గ్రామంలో ఉపాధ్యాయుడు ఆగస్టు నెలలో పదవి విరమణ చేశారు అని, కావున నేటికీ సుమారు నెలరోజులు గడుస్తున్న ఇంకా మా గ్రామంలో ఉపాధ్యాయుని నియమించలేదు అని దీంతో మా పిల్లలు చదువుకి దూరంగా ఉన్నారని, మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే మా గ్రామానికి ఉపాధ్యాయుని నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జివిఎంసి అదనపు కమీషనర్ కి అభినందనలు



**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 19:**జివిఎంసి అదనపు కమీషనర్ గా నూతనంగా భాద్యతలు
చేపట్టిన రేలంగి సోమన్నారాణను చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబ ఆలయ ట్రస్ట్ జివిఎంసి కార్యాలయంలో గురువారం ఉదయం పుష్పగుచ్ఛాలు ఇచ్చి,శాలువ కప్పి సన్మానించారు.చినగదిలి బాబా ఆలయ గౌరవ ఛైర్మన్ గా కూడా రెండు దశాబ్ధాలకు పైగా ఆలయ అభివృద్ధికి ఆధ్యాత్మిక సేవలందిస్తున్న సోమన్నాయరాణ బాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొనిపూజలు జరిపారు. ఆలయ కమిటి ఛైర్మన్ వానపల్లి అప్పారావు,చీఫ్ సెక్రెటరి ఆర్ .ఎ పాత్రో, సభ్యులు ఉంగరాల స్వామి జగదీష్ .రవితదితరులు పాల్గొన్నారు.